శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

బాబుతో కలిసి ప్రజాదర్బార్‌లో పాల్గొన్న అబ్దుల్ అజీజ్

నెల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం విజయవాడ మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీలతో కలిసి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబుల్ అజీజ్ శనివారం ప్రజాదర్బార్ గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు. దానికి మునుపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో జిల్లా రాజకీయాలపై అబ్దుల్ అజీజ్ చర్చించినట్లు సమాచారం.

వరదబాధితులకు అపస్మా 40 లక్షల సహాయం

బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త విజయవాడ వరదబాధితులకు అపస్మా యూనియన్ నాయకులు కావలినియోజకర్గం నుండి ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు 1,80,000, కోవూరు పాఠశాలల కరస్పాండెంట్లు 7 లక్షలా 40 వేలు అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్‌కి అందజేశారు. బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జరిగిన సమావేశంలో అందజేశారు. ఈ సందర్భంగా అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు విజయవాడలో వరద భీభత్సంతో అనేక మంది ఇబ్బందులు పడ్డారని ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులు వచ్చిన సమయంలో అపస్మా ఎప్పుడు ముందుంటుందని అన్నారు. గతంలో హుదూద్ తుఫాన్ సమయంలో, కర్నూలు వచ్చిన వరదలకు అపస్మా ఆపన్న హస్తం అందించిందని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులకు, విద్యార్థులను ఆయన అభినించారు. జిల్లా వ్యాప్తంగా అపస్మా 40 లక్షల రూపాయాలు ప్రభుత్వానికి అందిస్తుందని ఆయన తెలిపారు. కోవూరు నియోజకర్గం అపస్మా అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, నియోజకర్గ గౌరవాధ్యక్షులు రామసుబ్బారెడ్డి, నియోజకర్గ సెక్రటరీ మల్లీశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ ట్రెజరర్ రాధికారెడ్డి, బుచ్చి పట్టణ అధ్యక్షులు అయుబ్‌ఖాన్, ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ గిరిష్, మున్నా, చిట్టిబాబు, రవి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, మంజూర్ అహ్మద్, ప్రసాద్, సుజనా, మాల కొండారెడ్డి, సుమన్, హరిబాబు, జనార్దన్, కావలి నియోజకర్గ అధ్యక్షులు శివకుమార్, సెక్రటరీ గోపాల్‌రెడ్డి, ట్రెజరర్ రాధాకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీకి రూ.10లక్షల విరాళాన్ని అందజేసిన నూనె

నెల్లూరు,సెప్టెంబరు21 ప్రభాతవార్త-విద్య జనసేన పార్టీ అధినేత, రాష్ట్రడిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్‌ను ఆపార్టీ జిల్లా కోర్ కమిటిసభ్యులు నూనెమల్లిఖార్జునయాదవ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మద్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూనె అధినేతనలు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రూ.10 లక్షల రూపాయల నగదును పార్టీ కోసం విరాళంగా ప్రకటించిన నగదును నూనె మల్లిఖార్జున యాదవ్ అధినేతకు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతు జిల్లాలో క్రీయాశీలయ సభ్యత్వ నమెదును భారీ ఎత్తున నిర్వహించిన విజయవంతం చేయటం సతోషంగా ఉందన్నారు. ప్రజా సేవచేయటన్ని దైవకార్యంగా బావిచాలని సూచించారు. అందరూ నాయకులు, కార్యకర్తలు కష్టపడి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషిచేయ్యాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ జనసేనపై ఆదాపడి ఉందన్నారు. ఆప్పటికే అనేకమంది నాయకులు తమ పార్టీలోకి వచ్చిచేరటమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. విజయవాడలో ఏర్పడిన ప్రకృతి విపత్తులో కూడా తమ జనసైనికులు శక్తి వంచన లేకుండా పనిచేశారని గుర్తుచేశారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతుగా జిల్లాలో వారంలో రెండు రోజులు జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల పక్షాన నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెట్టుకూరుకి ఘన స్వాగతం

నంగం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త జిల్లా కేంద్ర సహకార సంఘం మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి తెలుగుదేశం నాయకులు మెట్టమొదటగా సంఘ మండలంకి వచ్చిన సందర్భంగా నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇది మంచి ప్రభుత్వం కార్యాక్రమానికి విచ్చేసిన సందర్భంగా దువ్వూరు నాయకులు కొప్పోలు అమర్‌నాద్‌రెడ్డి, దయాకర్‌గౌడ్, మక్తాపురం నాయకులు బాపన రఘురామయ్య, దువ్వూరునాయకులు మారెళ్ళ శ్రీనివాసులు, కొండయ్య, మర్రిపాడునాయకులు భీమేశ్వర్‌రెడ్డి, మావిళ్ళ రామూర్తి, గాంధీజనసంఘం నాయకులు మానికల కృష్ణమూర్తి, పలువురునాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పెద్దఎత్తున మోటార్‌బైకు ర్యాలీ నిర్వహించారు.

ఉప ముఖ్యమంత్రికి 2 లక్షలు అందజేసిన ప్రసాద్ యాదవ్

వెంకటాచలం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర క్రమశిక్షణ విభాగం అధ్యక్షులు, మరియు జాతీయ అదికార ప్రతినిది, వేమలపాటి అజయ్‌కుమార్ సారద్యంలో సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు బోనుబోయిన ప్రసాద్‌యాదవ్ 2 లక్షల నగదును పార్టీ ఫండ్ క్రింద ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు అందజేశారు. డిప్యూటి సిఎం ప్రసాద్ యాదవ్‌ను అబినందించారు. కష్టపడి పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కారించాలని సూచించారు.

నెల్లూరు ఎంపి వేమిరెడ్డిని కలిసిన మాలేపాటి

కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడిపి కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం కలిశారు. నెల్లూరులోని ఆయన కార్యాలయానికి వెళ్లి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై లిఖితపూర్వకంగా ఒక నివేదిక అందజేసినట్లు మాలేపాటి తెలిపారు. ఇటీవల కాలంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో, విజయవాడలోని టిడిపి ప్రముఖ నేతలను కలిసి కావలి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై వివరించినట్లు మాలేపాటి తెలిపారు. కావలి నియోజకవర్గంలోని పలు సమస్యలపై, రాజకీయ స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించి లిఖితపూర్వకంగా అర్జీని అందజేసినట్లు మాలేపాటి తెలిపారు. సానుకూలంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పందించి తప్పక సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఆయన వెంట టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర పాల్గొన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డిని కూడా కలిశారు.

వేమిరెడ్డి దంపతులను కలిసిన ముక్కాల ద్వారకానాథ్



నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త వైసిపిలో నెల్లూరు సిటీలో క్రీయాశీలకంగా పనిచేస్తూ నుడా చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ముక్కాల ద్వారకానాథ్ అమరావతిలో నారా లోకేష్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

పొలం పిలుస్తుంది పోస్టర్ ఆవిష్కరణ

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ఈ నెల 24న పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని జిల్లా రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయలో కలెక్టర్ క్యాబిన్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి తదితర అధికారులతో కలిసి పొలం పిలుస్తుంది పోస్టర్ని కలెక్టర్ ప్రారంభించారు.

ముఖ్యమంత్రితో సుపరి పరిపాలన

ఎంపి వేమిరెడ్డి

రాష్ట్రంలో ఒకే రోజు గ్రామ సభలు

జాబ్ మేళాలో 940 మందికి ఉద్యోగాలు

విడవలూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ఆంధ్రరాష్ట్రానికి సుపరి పరిపాలన అందించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయనతోనే అభివృద్ధి జరగడం సాధ్యమని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. మండలంలోని రామతీర్థంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యే దంపతులకు పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 100 రోజుల కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఒకే రోజు రాష్ట్రంలో 13 వేల 326 పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. వరదల్లో ముఖ్యమంత్రి వయసుకు మించి ఒక మిషన్‌లా ప్రజల వద్దకు వెళ్లడం వారి సమస్యలు తెలుసుకోవడం, పరిష్కరించడం గొప్ప విషయమని తెలియజేశారు. ఇటీవల ఢిల్లీకి వెళితే నిర్రాహారాలు పక్కన పెట్టి హోం మినిస్టర్, మినిస్టర్లను కలవడం సమస్యలను తెలియజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి 21 జీవో రద్దు చేయడం ప్రజలందరికీ మంచి జరిగిందన్నారు. ఇటీవల యువతీ యువకులకు జాబ్ మేళాలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారిలో 940 మందికి అదే రోజు సాయంత్రంకి ఉద్యోగ అవకాశం కల్పించి విధులకు పంపడం జరిగింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుంది. మత్స్యకారుల యువతకి ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. అనంతరం కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళల ఉచిత ప్రయాణం నిమిత్తం 1489 కొత్త బస్సులు కొనుగోలు చేయడం, దీపావళికి ఉచితంగా ప్రతి కుటుంబంలో మూడు సిలిండర్లు, ఉచిత ఇసుక గడిచిన వంద రోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే రోడ్లు, సైడ్ కాలవలు మౌలిక సదుపాయాలు కూడా ముఖ్యమంత్రి తీసుకురావడం జరుగుతుంది. గత ప్రభుత్వం రైతులకు ధాన్యం బకాయిలు వేయి 1674 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఇసుక ఆన్‌లైన్ పద్ధతిలో ఈ నెల 19 నుండి అమల్లోకి తీసుకురావడం జరిగింది. పక్కా ఇళ్లకు లక్షలు పెంపొందించడం గ్రామాల్లో నాలుగు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అంతకు ముందు శ్రీ రామలింగేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ వంశీకృష్ణారెడ్డి అడపాల శ్రీధర్ రెడ్డి, సత్తివోలు సత్యం రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, శ్రీనివాసులు, ఆవుల వాసు, లాయర్ దాసరి ప్రసాద్, శ్రీహరికోట గోపి, చిన్నబాబు, జనసేన పార్టీ నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, హరి కుమార్ రెడ్డి, బిజేపి నాయకులు కనుపర్తి నాగేంద్ర నాటారు, విజయ్ కుమార్, తుళ్లూరు మాధవ్, రాంప్రసాద్, కొమ్మి శ్రీధర్ నాయుడు, కామేశ్వరమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

గుడ్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం రెండో రోజు కార్యక్రమం గుడ్లూరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అని అనిపించుకున్నారన్నారు. అవ్వాతాతల పెన్షన్ రూ.4వేలకు, వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు, లక్షలాది మంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ, ప్రజల ఆస్తుల భద్రతకుల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరదబాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. సుపరిపాలన అందించటమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొత్త ప్రభుత్వంలో పంచాయతీలు తిరిగి ప్రాణం పోసుకుంటున్నాయని, గుడ్లూరు పంచాయతీకి ఇటీవల 15 లక్షల రూపాయలు విడుదల అయ్యాయని చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన సుమారు 400 ఇళ్లకు బిల్లులు రావాల్సి ఉందని, అవన్నీ త్వరలోనే క్లియర్ అవుతాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పెండింగ్ బిల్లులు కూడా చెల్లించమని ఆదేశాలిచ్చిన గొప్పనేత చంద్రబాబు అని తెలిపారు. అలాగే గ్రామాల్లో మూడు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇల్లు లేని నిరుపేదలకు త్వరలో స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్‌డీఎస్‌ఎస్ ద్వారా గ్రామాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు మార్చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన నాయకులను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని, వారిపై పెట్టిన అక్రమ కేసులను డిసెంబర్ నెలలోగా రద్దైపోతాయని అన్నారు. ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూతిప్పుకోకుండా పనులు చేయాలని ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. న్యాయమైన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలని, ప్రతి విషయంలో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని అన్నారు. అంతక ముందు గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో పలువురు ఇళ్లకు వెళ్లి, వంద రోజుల పాలన ప్రగతిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గుడ్లూరుతో పాటు మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావడంతో గుడ్లూరు జనసంద్రంగా మారింది. కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ కోటేశ్వరరావు, తహశీల్దార్ స్వర్ణ, ఉపాధి హామీ పథకం ఏపీడీ బాబురావు, పశు సంవర్ధకశాఖ ఏడీ సురేష్, వివిధ శాఖల అధికారులు, మండల టీడీపీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, సర్పంచ్ పాలకీర్తి శంకర్, ఎంపీటీసీలు చెన్నారెడ్డి, వరమ్మ, గోచిపాతల స్రవంతి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి శ్రీనివాసులు, పార్టీ నాయకులు పువ్వాడి వేణు, రావూరి వేణు, మేకపోతులు రాఘవయ్య, చెన్నారెడ్డి మహేష్, దామా వెంకటేశ్వర్లు, బీజేపీ మండల అధ్యక్షుడు ఇన్నమూరి ప్రభాకర్, జనసేన నాయకులు అన్నంగి చలపతి, మూలగిరి శ్రీనివాసులు, అమిరిశెట్టి మాధవ, బైరవరపు రాజశేఖర్, కుంచాల అంకమ్మరావు, సుధాకర్, శివ, మాలకొండయ్య, శంకర్, మండలంలోని పలు గ్రామాల టీడీపీ నేతలు పాల్గొన్నారు.

నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిన పెడుతున్న బాబు

నెల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త- వైద్యం గత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో నిర్వీర్యమైపోయిన ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలను పూర్తి స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిన పెడుతున్నాడని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో దినేష్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో ప్రజలు మెచ్చుకునేలా ముందుకు సాగుతోందని దినేష్‌రెడ్డి అన్నారు. పింఛన్లు రూ.4వేలు చేయడం, పోలవరం నిర్మాణం తిరిగి ప్రారంభించడం అన్ని వ్యవస్థలను సమీక్ష చేసి ప్రాణం పోయడం కానీ, తిరుమల దేవస్థానం ప్రక్షాళన చేయడం కానీ, పంచాయతీ, వ్యవసాయ, నీటి పారుదల వ్యవస్థలను ప్రోత్సహించడం ప్రజల అవసరార్థం పని చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఆయన కొనియాడారు. విజయవాడ వరదలు సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేసిన విధానం చాలా అభినందనీయం అని ఇటువంటి విపత్తులు వచ్చిన సమయంలో బాబు తీసుకునే జాగ్రత్తలు ఇంకెవరికి సాధ్యం కాదన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం సూపర్ 6 లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం ప్రభుత్వం పని చేస్తుందని మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. కూటమి పాలనలో 100 రోజుల్లో ప్రభుత్వం సాధించిన ఫలితాలు ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు.

స్థానిక సమస్యలకు పరిష్కారం అందించండి : కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగానికి అందిన ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం అందించాలని కమిషనర్ సూర్యతేజ విభాగం సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని సమస్యల ఫిర్యాదుల కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన హెల్త్ విభాగాన్ని కమిషనర్ సూర్యతేజ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెల్త్ లైన్ ద్వారా అందుకున్న ఫిర్యాదులను నిర్దేశిత సమయంలోనే పరిష్కారం అందిస్తున్నందుకు సిబ్బందిని అభినందించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 949018118 నెంబర్లకు వాట్స్‌ప్ ద్వారా లేదా 0861-2356777 అండ్ 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. నిర్దేశించిన ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, సచివాలయ భవనాల్లో ప్రదర్శించి హెల్ప్ లైన్ విభాగం పై విస్తృత ప్రచారం కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజల్లోకి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 29వ డివిజన్ విఎంఆర్ నగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పర్యటించారు. 3000 రూపాయిలు పెన్షన్‌ను 4000 రూపాయిలు చేసి ఒకటో తేది ఇంటింటికి వచ్చి పెన్షన్‌ను అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కిందని తెలిపారు. పేదోళ్ల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది. ఇంకా కూడా ప్రజల నుంచి సూచనలు, సలహాలు తీసుకుంటాం. పేదల ఆకలి తీర్చేందుకే ఐదు రూపాయిలకే అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తా అన్నారు. విజయవాడ వరదలు ముంచెత్తిన, 74 ఏళ్ళ వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడిన తీరును ప్రపంచం అంతటా కూడా ప్రశంసించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు దొడ్డపనేని రాజా నాయుడు, జలదంకి సుధాకర్, కనపర్తి గంగాధర్, ఓబిసి మోర్చా బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేశ్, డివిజన్ ఇంచార్జి గుద్దేటి చెంచయ్య, టిడిపి నాయకులు మమతా రెడ్డి, అస్లాం, గుద్దేటి భాస్కర్, మౌలాలి, జిలాని, పావళ్ళ ప్రసాద్, కొండసాయి రెడ్డి, మస్తాన్, బి. నారాయణ రెడ్డి, గీతాకృష్ణ, దిలీప్, షాజహాన్, కుమార్, దస్తగిరి, నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

దగదర్తి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త ఎన్నికలలో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులైన సందర్భంగా దగదర్తి మండలం చెన్నూరు గ్రామంలో శనివారం ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగుమాటి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పెన్షన్‌ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచారన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు 1వ తేదిన జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. డిఎస్సీ ప్రకటించి 16 వేలకు పైగా పోస్టులు భర్తీ చేస్తామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్న క్యాంటిన్ల ద్వారా 5 రూపాయలకే ప్రజల ఆకలి తీరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి తొలుత ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో చేసిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే దగుమాటిని భారీ గజమాలతో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పమిడి రవికుమార్‌చౌదరి, శ్రీహరినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావిజ్ఞప్తులను వెంటనే పరిష్కరించండి

చేజర్ల సెప్టెంబర్ 21 ప్రభాతవార్త ప్రజల నుండి వచ్చేవినతులను ఫెండింగ్ లేకుండా వెం టనే పరిష్కరించాలని ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత సూచించారు. ఈ సందర్భంగా శనివారం చేజర్ల తహసిల్దారు కార్యాలయంకి విచ్చేసి తహసిల్దారు రమణమూర్తితో కలిసి రెవిన్యూ సమస్యలపై సమావేశం నిర్వ హించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వచ్చే విన తులను పారదర్శకంగా పరిష్కరించాలని కోరారు. అలాగే మండలంలోని అసైన్‌మెంట్ భూములు సమగ్రంగా నివేదిక తయారు చేయాలని అన్నారు. అసైన్‌మెంట్ భూములకు సంబందించి రిజిష్టేషన్ జరిగివుంటే వాటి వివరాలు కూడా స్వీకరించాలని అన్నారు. చుక్కల భూము లు, ఇనామి భూములకు సంబందించి కూడా సమగ్ర నివేదికలను తయారు చేయాలని సూచించారు. అనంతరం తిమ్మాయపాళెం గ్రామంలో వ్యవసాయ భూములువ్యాపార రిత్యా భూములనుగా మార్చేందుకు ధరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం,అభివృద్ధి టిడిపి అజెండా :ఎమ్మెల్యే కాకర్ల సురేష్

సీతారామపురం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త ప్రజలకు సంక్షేమ పాలనను అందించడంలో టిడిపి ప్రభుత్వం ద్విగిజయంగా వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యమ్రాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శనివారం మండలంలోని మారంరెడ్డిపల్లి ,పబ్బులేటిపల్లి పంచాయితీలలో నిర్వహించారు. ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం స్టికర్లు అంటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గాజుల పల్లి భారతీ చంద్రారెడ్డి మాట్లాడుతు మారంరెడ్డిపల్లి పంచాయితీలోని నీటి సమస్య రోడ్ల సమస్య ,వంతెనల సమస్య మరియు స్మశాన వాటిక సమస్యలను ఎమ్మేల్యేకి వినతి పత్రం రూపంలో తెలియజేశారు.అనంతరం ఎమ్మేల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతు రాష్ట్రం ఎంతో ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్పటికి ద్విగిజయంగా ప్రజలకు సంక్షేమపాలనను అందిస్తు వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పటికి వరద ల నుండి భాదితులను కాపాడేందుకు టిడిపి ప్రభుత్వం నాయకులు అహర్నిశలు శ్రమించి తీవ్ర భారం పడకుండా ప్రజలను కాపాడారని అన్నారు.త్వరలోనే సూపర్ సిక్స్ పధకాలను అమలు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారద్యంలో రాష్ట్రం అభివృద్ధివైపు పరుగులు పెడుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు కొడవటి కంటి బాగ్యకుమారి,గాజులపల్లి భారతీచంద్రారెడ్డి, తోకల రామచంద్రయ్య, ముత్తూరు వెంకట సుబయ్య, ఎంపిటిసి తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, టిడిపినాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి, మాజీ ఎంపిటిసి కలివెలబాలస్వామి, ముత్తంశెట్టి చెన్నకేశవులు,వెంగళశెట్టివెంకటేశ్వ ర్లు, జోడు ఓబయ్య,కలివెల బాబు,పిడుగు రమేష్,సింగాల నాగేష్,యడమ ప్రవీణ్, బంధుగుల వెంకటేశ్వర్లు, నేలటూరు జాషావా, హిజ్రాయిల్, జనసేనసైనికులు బోగినేని కాశీరావు, గంధం వెంకటయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ శ్రీను సోదరులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త కావలి పట్టణం రాజా వీధిలో నివసిస్తున్న బొగ్గవరపు శ్రీనివాసులు (అన్నపూర్ణ శ్రీను), తిరుపతిరావుల నివాసానికి కావలి వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నేతలతో వెళ్లారు. అన్నపూర్ణ శ్రీను సోదరుడు తిరుపతిరావు ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కు మార్‌రెడ్డి వారిని పరామర్శించారు. కొద్దిసేపు వారితో ముచ్చటించారు.

బంగారు వ్యాపారి నల్లూరు రమేష్ షాపులో... కావలి పట్టణ విష్ణాలయం వీధిలో వున్న రమేష్ సిల్వర్ ప్యాలెస్ షాపుకు కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నేతలతో వెళ్లారు. అక్కడ కొంతసేపు బంగారు వ్యాపారుల సంఘం రాష్ట్ర నేత నల్లూరు వెంకట రమేష్, బైరవ, నల్లూరు రోశయ్యలతో ముచ్చటించారు. పలువురు వ్యాపారస్తుల్ని ఆయన ఆప్యాయంగా పలకరించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి వెంట వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ వైసిపి ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, వైసిపి నేత చెన్ను ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫౌష్టికాహారం ప్రయోజనకరం : సిడిపిఒ సునీలత

ఆత్మకూరు,సెప్టెంబర్21ప్రభాతవార్త: సమాజంలో గర్భిణీలు, మహిళలు పౌష్టికాహారం పట్ల తగిన అవగాహనను పెంపొందించుకోవాలని వారికి పోషక విలువలు కలిగిన ఆహారం అత్యంత ఆవశ్యకం, ప్రయోజనకరమని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఒ పగడాల సునీలత పేర్కొన్నారు. శనివారం పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెస్ట్ హరిజన వాడ అంగన్‌వాడీ కేంద్రం, పేరారెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్ర, స్థానిక బాలికోన్నత పాఠశాలల్లో సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవనారాయణమ్మల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన సదస్సుల్లో సిడిపిఒ సునీలత అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వివిధరకాల పౌష్టికాహార ప్రదర్శనను ఆమె పరిశీలించి వాటి గురించి మహిళలకు వివరించారు. అనంతరం సదస్సుల్లో ఆమె ప్రసంగిస్తూ గర్భిణీలు, బాలింతలు , పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలనే లక్ష్యంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పాలు, గుడ్లు, బాలామృతం , బాలసంజీవిని, అదనపు ఆహారం తదితర పౌష్టికాహారం అందిస్తుందని వాటితోపాటు గర్భిణీలు, బాలింతలు తమకు అందుబాటులో స్వల్ప వ్యయంతో లభించే పోషకవిలువల ఆహార పదార్థాలను కూడా వినియోగించుకోవాలని ఆమె కోరారు. పౌష్టికాహారం వలన బోలెడు ప్రయోజనాలున్నాయని, గర్భిణీలకు, బాలింతలకు అవసరమని ఈ విషయాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా లాగే ఈదపా కూడా ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హేనాసుజన్ ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీలు, సదస్సులు , పౌష్టికాహార ప్రదర్శనలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈసదస్సులకు సార్థకత చేకూరేలా గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జి.కస్తూరి, పి.విజయలక్ష్మి, ఉపాధ్యాయినిలు, బాలికోన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని కోటేశ్వరమ్మ , అంగన్‌వాడీ కార్యకర్తలు డి.పద్మావతి, వేణుకుమారి, శ్రీదేవి, వాణిశ్రీ, పరమేశ్వరి, నాగరత్నమ్మ , పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, విద్యార్థినిలు, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలి

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని పద్మావతి సెంటర్ లో నివాస ఉంటున్న సయ్యద్ సకిల్ తను ఏపీ మెకానిక్ గా జీవనం ప్రారంభించానని శనివారం ఉదయం స్థానిక జర్నలిస్టుల భవన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ లో విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పని మెచ్చి కంపెనీ వాళ్ళు సొంతంగా ఏజెన్సీ పెట్టుకోమనడంతో తన తాతకు సంబంధించి ధనలక్ష్మిపురంలో సొంత ఇల్లను అమ్మి ఆ డబ్బులతో వ్యాపారం చేయాలనకున్నారుఈ క్రమంలో వెంకటేశ్వపురంలో ఉంటున్న తన మామ దగ్గరికి వెళ్లి విషయం చెప్పగా దానికి ఆమోదించి తనకు ఇవ్వాల్సిన రెండు లక్షల కూడా చెల్లించాలని కోరారని,దీనికి సరే అని ఇల్లు అమ్మకానికి పెట్టగా ధనలక్ష్మిపురంలో ఉన్నటువంటి తన నివాసం దగ్గరకు వచ్చి గొడవ చేసి ఇబ్బంది పెట్టారని వివరించారు.అనంతరం పెంకటేశ్వరంలో తన అత్తగారింటికి వెళ్లి తన భార్యను తీసుకరావడానికి అక్కడికి వెళ్ళగా తనమీద తన దగ్గర బంధువులు కొంతమంది మారినాయుధాలతో దాడి చేయడంతో రెండవ నగర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలిపారు.వారు నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ కు పంపించగా అక్కడ ట్రీట్మెంట్ తీసుకోవడం జరిగిందని చెప్పారు తనకు న్యాయం చేయాలని కోరారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన భోగినేని

ఉదయగిరి,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త: జనసేన పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ విభాగం అధ్యక్షులు, జాతీయ అధికారి ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్ గారి సారధ్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు ,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిసి 2 లక్షల రూపాయలను అందించిన ఉదయగిరి జనసేన పార్టీ నాయకులు,నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యులు భోగినేని కాశీరావు.. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిసి నియోజకవర్గ సమస్యలు,పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరిగింది.

ఉర్దూ పాఠశాల తనిఖీ

వింజమూరు, సెప్టెంబర్21ప్రభాతవార్త: వింజమూరు సుజాతనగర్‌లోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజామొహిద్దీన్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా షేక్ ఖాజామొహిద్దీన్ విద్యార్థుల ప్రార్థనా సమయంలో పాల్గొని విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులు ప్రతిరోజూ హాజరు కావాలని, ముస్లిం మైనార్టీల్లో ఆడపిల్లలు ఎక్కువమంది డ్రాపవుట్ అవుతున్నారని వారు ఆగిపోకుండా పాఠశాలలకు వచ్చేలా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. తరగతి గదిలో బోధనా సామాగ్రితో, సృజనాత్మకతతో బోధించాలని అప్పుడే విద్యార్థులకు ఆసక్తి కలుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని ఉర్దూ పాఠశాలలు, ఉర్దూ సెక్షన్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉర్దూ భాషను తప్పనిసరిగా బోధించాలన్నారు. అనంతరం సెల్ఫ్ అసైన్‌మెంట్ జవాబు పత్రాలను , విద్యార్థుల వర్క్‌బుక్, సిలబస్, పాఠశాల రికార్డులు, టీచింగ్ డైరీలు, లెసన్‌ప్లాన్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాహీరాబేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

వింజమూరు, సెప్టెంబర్21ప్రభాతవార్త: వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా నెల్లూరుజిల్లా నెహ్రూ యువకేంద్రం వారి సహకారంతో స్రెడ్ స్వచ్ఛందసంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వాగాల శ్రీహరి అధ్యక్షతన స్థానిక హైస్కూల్లో క్లీన్ అండ్‌గ్రీన్, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారాన్ని తీసివేసి శుభ్రం చేశారు. పలు చోట్ల చెట్లను నాటారు. చెట్లు పెరగడం వలన పాఠశాలలో పచ్చదనం ఆహ్లాదకరంగా ఉంటుందని , పరిశుభ్రమైన గాలి వస్తుందని, ఆరోగ్యకరమైన వాతావరణం వస్తుందన్నారు. ఈసందర్భంగా వాగాల శ్రీహరి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో , కార్యాలయాల్లో చెత్తాచెదారం , ప్లాస్టిక్ వాడకం వలన సమస్యల గురించి అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర వింజమూరు బ్లాక్ మెంబర్ షేక్ ఇబ్రహీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రీడా ఎంపికలు

వింజమూరు, సెప్టెంబర్21ప్రభాతవార్త: వింజమూరు లోని జిల్లా బాలుర ఉన్నతపాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. అండర్ 17, అండర్ 14 బాలబాలికల విభాగంగా ఖోఖో, వాలీబాల్, చెస్ పోటీలు నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు సోమవారం నుండి జరిగే ఉదయగిరి నియోజకవర్గ స్థాయి పోటీల్లో వింజమూరు మండలం తరపున పాల్గొంటారని పిడిలు ఎన్.ప్రభాకర్‌రెడ్డి , వెలుగోటి కృష్ణ, తిరుపాల్‌రెడ్డి, అంజయ్య తెలిపారు. ఈ పోటీల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని క్రీడల్లో ప్రతిభ కనపరిచారని ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో పిడిలు రజనీవిలాసిని, పిఇటి మాచర్ల, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం

వింజమూరు, సెప్టెంబర్21ప్రభాతవార్త: మండలంలోని బుక్కాపురంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుజాత ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలను నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. గర్భవతులు, బాలింతలు , 0-6సంవత్సరాల పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేవనూరి వెంకటేశ్వర్లు , మహిళా పోలీస్ పద్మసేన , అంగన్‌వాడీ వర్కర్ టి.మహేశ్వరి, హెల్పర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాలు

గుడ్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త విజయవాడ వదర బాధితుల కోసం గుడ్లూరు మండలానికి చెందిన దాతలు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విరాళాలు అందజేశారు. గుడ్లూరు మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ముఖ్య నేతలు కలిసికట్టుగా 24040 రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందించారు. మండల బీజేపీ అధ్యక్షుడు ఇన్నమూరి సుధాకర్, తన కుమారుడు పుట్టిన రోజు సందర్భంగా రూ.1016 రూపాయలు అందించారు. దాతలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, బీజేపీ అధ్యక్షులు ఇన్నమూరి సుధాకర్, జనసేన నాయకులు అన్నంగి చలపతి, మూలగిరి శ్రీనివాసులు, అమిరిశెట్టి మాధవ, భైరవరపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నెల్లూరు సిటీ ఇంచార్జి చంద్రశేఖర్ రెడ్డిని కలిసిన మైనారిటీ నాయకులు

నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 48వ డివిజన్ మైనారిటీ నాయకులు సిద్ధిక్ ఆధ్వర్యంలో వైసిపి ముఖ్య నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి చేస్తామని వారు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నగర నియోజకవర్గ ఇంచార్జి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తామని తెలిపారు.

విపత్తు నిర్వహణ విధుల్లో మన కార్మికుల సేవలు ప్రశంసనీయం : కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త: విజయవాడ వరద ముంపు విపత్తు సహాయక చర్యల్లో పాల్గొని,దాదాపు పది రోజులకు పైగా పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టిన నెల్లూరు నగర పాలక పారిశుద్ధ్య విభాగం కార్మికుల సేవలు అత్యంత ప్రశంసనీయుమని కమిషనర్ సూర్యతేజ కొనియాడారు.విజయవాడ విపత్తు విధుల్లో పాల్గొన్న 325 మంది కార్మికుల సేవల గౌరవార్థం కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నూతన వస్త్రాలతో పాటు కుట్టుకూలీకి మొత్తం పన్నెండువందల రూపాయలు నగదు ప్రోత్సాహకాన్ని కమిషనర్ అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడలోని 61వ డివిజను ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక అధికారిగా తనకు బాధ్యతలు ఇచ్చారని,విధులను పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు నెల్లూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం కార్మికులు ఎంతగానో సహకరించారని కొనియాడారు.విపత్తు నిర్వహణలో అత్యంత కఠినమైన వాతావరణాన్ని తట్టుకుని,ప్రతీకూల పరిస్థితుల్లో అహర్నిశలు శ్రమించని కార్మికులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు.విపత్తు నిర్వహణ విధుల్లో కార్మికులందిరనీ పర్యవేక్షిస్తూ పరిస్థితులు పూర్వస్థితికి వచ్చేంత వరకు యుద్ధ ప్రాతిపదికన కృషి చేసిన సిబ్బంది సేవలు అత్యంత గర్వనీయమని కమిషనర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య,మేనేజర్ ఇనాయత్తుల్లా,సుపరింటెండెంట్ సులోచన సిబ్బంది పాల్గొన్నారు.

రూ.45లక్షలుతో నిర్మించారు-వదిలేశారు

వలేటివారిపాలెం సెప్టెంబరు 20, ప్రభాతవార్త అయ్యవారిపల్లె గ్రామంలో రూ.45లక్షలు వెచ్చించి సచివాలయభవనాన్ని నిర్మించారు .వదిలేశారు.ప్రారంభించలేదు. ఇక్కడ వాటర్ సౌకర్యం అందుబాటులో లేదన్న సాకుతో గత రెండేళ్లకి పైగా అద్దెభవనంలో నిర్వహిస్తున్నారు. ఏడాదికాలంగా బ్రహ్మాండమైన భవనం అందుబాటులో ఉంది.అయినా సచివాలయసేవలకు ఈ భవనంను ఉపయోగించకపోవడాన్ని పలువురు గ్రామస్తులు తప్పుపడుతున్నారు.లక్షలు పోసి భవనం నిర్మించి ఇంకా అద్దెభవంనలో కొనసాగడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.అమ్మపాలెం, అయ్యవారిపల్లె పంచాయతీల్లోని అమ్మపాలెం, అయ్యవారిపల్లె, బంగారక్కపాలెం,రామలింగాపురం, మాలకొండ నివాసప్రాంతాలు ఉన్నాయి.సచివాలయ సిబ్బంది నిత్యం అద్దెభవనంలో ఉండి సేవలు అందించడాన్ని పలువురు ఆక్షేపిస్తున్నారు.ఉపాధిపథకం నిధుల నుంచి రూ.40లక్షలు గ్రామ పంచాయతీ నుంచి రూ.5లక్షలు వెరసి రూ.45లక్షలతో నిర్మించారు. తాగునీటి సౌకర్యం కల్పించకపోవడం అధికారులు అశ్రద్దకు నిదర్శనం.ఇప్పటికైనా తాగునీటి వసతి కల్పించి భవనాన్ని ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ విషయమై పంచాయతీ సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు, కార్యదర్శి రవికుమార్‌లు మాట్లాడుతూఉన్నతాధికారులు ఆదేశాలతో త్వరలో భవనాన్ని వినియోగంలోకి తీసుకరానున్నట్లు తెలిపారు.

మృత్యురాలు శ్రవణి కేసు పై వివరణ ఇచ్చిన కొడవలూరు సిఐ

కొడవలూరు సెప్టంబరు 21 ప్రభాతవార్త: కొడవలూరు మండలం, పద్మనాభసత్రం పంచాయితీలోని పల్లిపాలెం గ్రామంలో వెలుగు చూసిన శ్రవణి మృతి పట్ల విషాద సవింఘట అందరికి విదితమే ఈ కేసు విషయం పై శనివారం కొడవలూరు సిఐ సురేంద్రబాబు మీడియాతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పల్లిపాలెం గ్రామంలో తిరుమూరు శ్రవణీ 23 సంవత్సరాల అనే వివాహిత మహిళా కేసును, మొదటిలో గ్రామ విఆర్‌వో ఇచ్చిన ఫిర్యాదుపె మిసింగ్ కేసుగా నమోదు చేయటం జరిగిందని అన్నారు. అనంతరం కేసు పూర్వపరాలు పరిశిలించగా శ్రవణి అనే వివాహిత మహిళా మొదటి భర్తకు విడాకుల అనంతరం కొన్నళ్లగా ఆమె వారి తల్లిదండ్రుల ఇంటిలో ఉంటూ నార్తఆములూరు చెందిన ఒ వ్యక్తితో అక్రమ ప్రేమ సంబంధం ఉండటంతో అది మంచిది కాదని తల్లి దేవశేనమ్మ తండ్రి వెంకటరమణయ్య అక్క భువనేశ్వరి ముగ్గురు కలసి మృత్యురాలైన శ్రవణికి మరో వివాహం చేయాలని సంకల్పంతో, దానికి ఆమె ఒప్పుకోక పోవడంతో శ్రవణిని ఆత్మహత్యగా చిత్రీకంచే క్రమంలో గత నెల 24వ తేది అర్ధరాత్రి 12 గంటల సమయంలో అమెను చచంపెయాలని ఉద్దేశంతో ముందుగా పురుగుల మందును ప్రయోగించాలని అనుకున్నారని, దానికి ఆమె సహకరించక పోవడంతో, ఆమె మెడకు చీర వేసి లాగి చంపేశారని ఈ కేసు పూర్వపరాలు ముద్దాయిలు చెప్పిన అంశాలు మేరకు శ్రవణి శవాని తహసీల్దారు, ఫోరిసిక్ డాక్టర్ ఆధ్వర్యంలో పరిశీలించగా తెలిందని త్వరలో అమె పూడ్చిపెటేందుకు సహకరించిన చెంచయ్య, మురళిని త్వరతో పటుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కోటిరెడ్డి, ఎఎస్సై ప్రసాద్ పాల్గొన్నారు.

స్వచ్ఛత హిసేవలో రోడ్లపై గుంటలు పూడ్చివేత

బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభా తవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని కమీ షనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వ ర్యంలో 5 వ రోజు స్వచ్ఛత హిసేవ కార్యక్రమాన్ని చేపట్టా రు. కొన్ని చోట్ల రోడ్లపైన వు న్న గుంటల్ని రబ్బీష్‌తో పూడ్పించారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో వుంచుకొని స్వచ్ఛతహిసేవలో గుంటలు పూడ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మున్సిఫల్ సిబ్బంది ఉన్నారు.

పోలీసులు వేషంలో దారిదోపిడి
24 గంటల్లో నిందితులను పట్టుకున్న పోలీసులు

నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ముత్తుకూరు దారిదోపిడి కేసును నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పోలీసులు 24 గంటల్లోగా చేదించారు. పొలాలను తక్కువ ధరకు ఇప్పిస్తామని నమ్మబలికి నగదుతో వచ్చిన వారిని పోలీసులు వేషాల్లో బెదిరంచి నగదుతో ఉడాయించిన నిందితుల్లో నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి భారీ మొత్తంలో సొత్తును రికవరీ చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శనివారం రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు వెల్లడించారు. డిఎస్పి తెలిపిన సమాచారం మేరకు పాండిచ్చేరికి చెందిన ఉస్మాన్‌కు నెల్లూరు జిల్లా పలికి చెందిన షేక్ హసన్ దగ్గర బంధువు అవుతారు. ముత్తుకూరు సమీపంలో పొలాలకు మంచి గిరాకీ అని తక్కువ ధరకు పొలాలను ఇప్పిస్తానని హసన్ నమ్మబలికాడు. రూ. 50 లక్షల నగదులతో హసన్ తన సన్నిహితులతో కలిసి ముత్తుకూరు మండలంలోని జెన్కో వద్దకు వచ్చారు. ముందుగానే వేసుకున్న పథకం ప్రకారం హసన్ తన స్నేహితులైన ఇసుకపల్లికి చెందిన షేక్ జానీ భాష, ఫిదా రవీంద్ర, ఇర్షాద్‌లతో పాటు మరికొందరితో కలసి నగదు కొట్టేసేందుకు ప్రణాళిక రచించాడు. ఇందులో భాగంగా హసన్ ఉస్మాన్‌తో మాట్లాడుతఉండగా పోలీసు వేషధారణలో వచ్చిన వ్యక్తులు వారిని బెదిరించి ఉస్మాన్ వద్ద నుంచి రూ. 50 లక్షల నగదు సంచిని తీసుకుని ఉడాయించారు. వెంటనే తేరుకున్న బాధితుడు ఎపోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన పై తీవ్రంగా స్పందించిన జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశ

పంటపాలెం పంచాయితీ అభివృద్ధికి పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సహకరించండి

ముత్తుకూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : పంటపాలెం పంచాయితీ అభివృద్ధికి పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సహకరించాలని టిడిపి మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పంటపాలెం పంచాయితీలో పామాయిల్ ఫ్యాక్టరీల యాజమాన్యం ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటపాలెం పంచాయితీకి సంబంధించి సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. తాగునీరు పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పంచాయితీలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన అన్నారు. గ్రామంలోని పేదవారికి ఆరోగ్య సమస్యలు ఏమైనా వస్తే వెంటనే పరిశ్రమల యాజమాన్యం కూడా సహాయ సహకారం అందించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధే లక్ష్యంగా సిఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పరిశ్రమల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపెంట సముద్ర తీరంలో స్వచ్ఛభారత్

కావలి రూరల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : జాతీయ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛసాగర్ సురక్ష సాగర్ స్వచ్ఛభారత్ అనే నినాదంతో మత్స్యకార సంక్షేమ సమితి, ఇన్కాస్ సంస్థ ఆధ్వర్యంలో కావలి మండలం తుమ్మలపెంట బీచ్ వద్ద శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్కాస్ సంస్థ ప్రతినిధి శివకుమార్ మాట్లాడుతూ మా సంస్థ నుంచి మత్స్యకారులకు 8 రకాల ప్రయోజనాలు వున్నాయని తెలిపారు. చేపలు ఎక్కువుగా ఎక్కడ దొరుకుతాయో కనిపెట్టే పరికరం, మూడు రోజులు ముందు అలల ఎత్తు ఏ విధంగా వుంటాయో, తుఫాన్ హెచ్చరికలు, సునామీ హెచ్చరికలు, ఎక్కడైనా పడవలు మిస్ అయితే సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫిషరీస్ ఎడి శ్రీనివాసులు మాట్లాడుతూ మన ఇంటిని ఏ విధంగా శుభ్రం చేసుకుంటామో మన బీచ్‌ను కూడా ఆ విధంగా శుభ్రం చేసుకోవాలన్నారు. మత్స్యకార సంక్షేమ సమితి ప్రతినిధి మాట్లాడుతూ రాష్ట్రంలో 45 బీచ్‌ల వద్ద శుభ్రత కార్యక్రమాలు జరిగాయని, మత్స్యకార సంక్షేమ సమితి ఉద్దేశం తీర ప్రాంత సంరక్షణ మనందరి బాధ్యత అనే నినాదంతో తీర ప్రాంత గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మత్స్యకారులకు భరోసా కల్పించడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంక్షేమ సమితి కోశాధికారి లక్ష్మినారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు, టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వయసు మళ్ళిన వారి ఆలోచనలకు అనుగుణంగా మెలగాలి

నెల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త- వైద్యం : వయసు పైబడిన వారిని సమాజానికి దూరంగా ఉంచకుండా వారి ఆటలచ నలకు అనుగుణంగా కుటుంబ సభ్యులు మెలగగలిగితే మతిమరుపు వ్యాధి రాకుండా ఉంటుందని ఫోనిక్స్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ఏ.వైష్ణవి తెలిపారు. శనివారం ప్రంపచ మతిమరపు నివారణ దినోత్సవం సంధ్భంగా ఫోనిక్స్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఏ.వైష్ణవి న్యూరోస్పషాలిటీ సెంటర్ వారి సౌజన్యంతో, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరులోని ఆస్థాన శిష్టియ మహిళా మండలి వృద్దుల ఆశ్రమం నందు ఉచిత మెడికల్ క్యాంపు అవగాహన మరియు పండ్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వైష్ణవి మాట్లాడుతూ ఒక వయసు దాటిన వారిని నేరుగా ఉంచడం, సమాజానికి వారి అవసరం లేదన్నట్లు దూరంగా పెట్టడం, వాళ్ళ ఆలోచనలకు భావనలకు ప్రాముఖ్యతను ఇవ్వకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేయటం వలన అల్జీమర్స్ వ్యాధి పెరిగే అవకాశం ఉందన్నారు. సమిష్టి కుటుంబాల మాట ఏమోగాని, వృద్దులను కుటుంబాలు ఆదుకోవాలి, వారి పట్ల ప్రేమ, గౌరవం, ఆదరణ తప్పక చూపించాలి, ఎంతో కొంత వారు కూడా చురుకుగా ఉండేలా నిత్యజీవన స్రవంతిలో కలుపుకుపోవాలి, అలా చేయడం వలన అల్జీమర్స్ వ్యాధి సంఘానికి పట్టే చీడలా పెరిగిపోకుండా కాపాడుకోవచ్చని అన్నారు. అల్జీమర్స్ వ్యాధిమానవుడు సంఘజీవిని గుర్తు చేస్తుందన్నారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 21న వరల్డ్ అల్జీమర్స్ డే చేస్తారని, దీనిని 1994లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రారంభించిందని, ఇది అల్జీమర్స్ డిసీజ్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ 1984లో మొట్టమొదటి సారిగా ప్రారంభించిందని, ప్రతి సంవత్సరం ఒక థీమ్ ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది థీమ్ టైం టు యాక్ట్ అండ్ డిమెన్షియా, టైంటు యాక్ట్ అండ్అల్జీమర్స్ అంటే డిమెన్షియా, అల్జీమర్స్‌ల విషయంలో టైంకి సరైన చర్యలు తీసుకోవాలన్నారు. 65 ఏళ్ల వయస్సులో ఆరు శాతం, 85 ఏండ్ల తరావ్త 30 శాతం మంది అల్జీమర్స్ బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాదిలో 65 ఏండ్లు అంతకంటే ఎక్కువ వయసున్న 6.9 మిలియన్ల మందిని గుర్తించారు అన్నారు. అందులో 70శాతం మంది 75 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్న 6.9 మిలియన్ల మందిని గుర్తించారన్నారు. అందులో 70శాతం మంది 75 ఏళ్లు అంతకంటే పెద్ద వాళ్ళు ఉన్నారన్నారు. అనంతరం వృద్దులను పరీక్ష చేసి ఉచితంగా మందులు, పండ్లు పంపిణీ చేశారు. జిల్లా పీహెచ్‌పీ నాయకులు డాక్టర్ వైష్ణవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీహెచ్‌పీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్సై మహబూబ్‌భాషా, పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, పి.సురేష్‌రెడ్డి, పీఆర్ఓ మురళి, ఆశ్రమ నిర్వాహకులు ఆసీఫ్ పాల్గొన్నారు.

టీటీడీని అపవిత్రం చేసిన ద్రోహి జగన్

– గొడ్డు మాంసంతో తయారైన నెయ్యిని వాడిన సుబ్బారెడ్డిని ఉరి తీయాలి
– దేవాలయాల్లో అన్యమతస్తులను తొలగించాలి

నెల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : గడిచిన ఐదేళ్లలో చరిత్రలో లేని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో గొడ్డు మాంసం, చేపలు, జంతువుల కుళ్ళిపోయిన కళేబరాలతో తయారు చేఇన నెయ్యిని తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డు అన్న ప్రసాదాలలలో వాడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అపవిత్రం చేశాడని, సుప్రీం కోర్టు ఈ విషయాన్ని సుమోటోగా తీసుకుని అతనిని అరెస్టు చేయాలని తక్షణమే తెలుగుదేశం పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని గాంధీ బొమ్మ కూడలిలో కప్పిర రేవతితో పాటు తెలుగు మహిళలు భారీ సంఖ్యలో తిరుమలలో వైసీపీ చేసిన ఆకృత్యాలకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని భారీ ఎత్తున వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాదాలలోనే స్వచ్ఛమైన నెయ్యిని వాడకుండా కమీషన్ల కోసం జంతు కళేబరాలతో తయారు చేసిన నెయ్యిని వాడి తీవ్రమైన పాపానికి పడిగట్టిన జగన్, ఆనాటి టీటీడీ ఈవో ధర్మారెడ్డ, ఆనాటి చైర్మన్ అయినా వైవీ సుబ్బారెడ్డిలను తక్షణమే అరెస్టు చేసి ఉరితీయాలని ఆమెడిమాండ్ చేశారు. దేవాలయాల్లో ఎక్కడా కూడా అన్యమతస్తులను కూడా ఉంచకూడదని, తమ పార్టీ నేతైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కూడా ఆమె విజ్ఞప్తి చేశారు. అన్యమతస్తులను హిందూ దేవాలయాల్లో ఉద్యోగస్తులుగా నియమిస్తే ఇలాగే ఉంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో ఉన్న అన్యమతస్తులను వెంటనే తొలగించాలని తమ నాయకుడైన చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. దీంతో రాష్ట్రంలో ఎక్కడా కూడా హిందువుల మనోభావాలు దెబ్బతీసే పరిస్థితులు ఉండవన్నారు. ఏదీ ఏమైనా జరిగిన విషయాలను సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకుని ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడిన వారిని ఉరి తీయాలని ఆమె డిమాండ్ చేశారు. వారితో పాటు ఈ నిరసన కార్యక్రమంలో తాము సైతం అంటూ ముస్లిం మహిళలు కూడా పాల్గొని నిరసన తెలియజేశారు.

కేజీబీవీ విద్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు

గుడ్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : గుడ్లూరు మండలం మొగుళ్ళూరులోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. విద్యాలయం ప్రాంగణంలో వంటగది, ఇతర రూములను, పారిశుధ్యాన్ని పరిశీలించారు. క్లాస్ రూములకు వెళ్లి సౌకర్యాలు ఎలా ఉన్నాయో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో 200 మందికి పైగా విద్యార్థినులు ఉంటున్నారని, ఈ ఏడాది కొత్తగా జూనియర్ కాలేజీ తరగతులు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ అమృత జోత్స్న ఎమ్మెల్యేకు వివరించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాలు సూచి శుభ్రతతో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థినులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలన్నారు. అలాగే విద్యాలయం ప్రహరి ఎత్తు పెంచి గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో పాటు బయట వైపు లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బయట జంగిల్ క్లియరెన్స్ చేయాలని సూచించారు. అవసరమైతే పంచాయతీ నుంచి నిధులు తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పలువురు నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలోనే డెలివరి చేయించుకోండి

బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : గర్భవతులు కాన్పులు ప్రభుత్వ వైద్యశాలలోనే చేయించుకోవాలని సూపర్‌వైజర్ ఉమా సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు గాజులవీధి అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన పౌష్టికాహార వారోత్సవాలలో పాల్గొన్న సందర్భంగా ఆమె తల్లులకు,గర్భవతులకు పలు సూచనలు ఇచ్చారు. గర్భవతులు,తల్లులు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అందించే బాలామృతం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎం అరుణ, ఎఎన్ఎం రమ,అంగన్‌వాడీ కార్యకర్తల ఎన్ సునీల, ఇవి రమణమ్మ, ఎ.విజయమ్మ, అవుట్ రీచ్ వర్క్ పవిత్ర, గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లునాయుడు వర్ధంతి సందర్భంగా అన్న క్యాంటిన్‌లో అన్నదానం

కావలి రూరల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : కావలి పట్టణ 31వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, టిడిపి జిల్లా కార్యదర్శి మంచాల ప్రసాద్ తండ్రి స్వర్గీయ మంచాల వెంకటేశ్వర్లునాయుడు 4వ వర్ధంతి సందర్భంగా శనివారం కావలి పట్టణంలోని అన్న క్యాంటిన్‌లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనానికి సంబంధించి 1200 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచాల ప్రసాద్ మాట్లాడుతూ తమ తండ్రి మంచాల వెంకటేశ్వర్లునాయుడు స్వర్గస్తులైన నాటి నుండి ఆయన పేరు మీద ప్రతి సంవత్సరం పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం తెలుగుదేశం ప్రభుత్వం పేద వారికి కడుపు నింపాలనే ఉద్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఎటువంటి ఆడంబరాలకు వెళ్లకుండా అన్న క్యాంటిన్ ద్వారా తన తండ్రి పేరు మీద పేదలకు ఆకలి తీర్చిన మంచాల ప్రసాద్‌ను పలువురు అభినందించి ఆయనను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వర్దినేని భాస్కర్, చల్లా వెంకటేశ్వర్లు, పులివర్తి రవీంద్ర, వెల్లంకి శ్రీనివాసులు, వెంగయ్య, ఎ.వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాసులు, కొండలరావు, మాల్యాద్రి, షాన్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

కావలి ఆర్టీసీ డిపో పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : కావలి ఎపిఎస్ఆర్‌టిసి డిపో పరిధిలోని డిపో కార్మికులు గత పది రోజులుగా డిపో మేనేజర్ రావూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఆపనీయకుండా అడ్డుకుంటున్నారు. హైదరాబాద్ నుండి నెల్లూరుకు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు కావలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆపి నెల్లూరు ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ఆర్టీసీ ఆదాయానికి తీవ్రంగా గండిపడుతుందని డిపో మేనేజర్ రావూరు శ్రీనివాసులు తెలిపారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సూచనల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. కావలి డిపో సూపర్‌వైజర్లు, వివిధ సంఘాల ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఆర్టీసీ పరిరక్షణ సమితిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ వాహనాలను బస్టాండ్‌కు 200 మీటర్ల దూరంలో ఆపుతున్నామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో డిపో మేనేజర్ రావూరు శ్రీనివాసులు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ యం.రామకృష్ణ, బస్టాండ్ మేనేజర్ యం.రమేష్‌బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు రఘునాథరెడ్డి, వెంకటేశ్వర్లు, చెంచురామయ్య,కె.వి.రమణయ్య, నారపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వరికుంటపాడు,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే ధ్యేయం గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యుత్తమ పాలన సాగిస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ అన్నారు.శనివారం వరికుంటపాడు గ్రామ పంచాయతీలోని కనియంపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటా తిరిగి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ సుపరిపాలనను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ తో నే అభివృద్ధి సాధ్యమన్నారు.ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలే అయిన ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి నేరవేరుస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమములో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ షంషీర్,టిడిపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎన్‌సిసి క్యాడెట్స్

కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలోని నావెల్ యూనిట్ ఎన్‌సిసి క్యాడెట్స్ శనివారం పాఠశాల ప్రాంగణంలో 20 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ 10(ఏ) నావెల్ యూనిట్ నెల్లూరు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్ట్‌నెంట్ కమాండర్ గణేష్ గోదం గవే ఆదేశాల మేరకు వార్షిక సంయోజనలో భాగంగా ఈ రోజు మొక్కలు నాటడం జరిగిందన్నారు. మానవాళి భూమి మీద జీవనం కొనసాగించాలంటే చెట్లు ఎంతో ముఖ్యమన్నారు. అందుచేత అందరం కలిసి మొక్కలను నాటి చెట్లుగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హయ్యూల్ హయ్యూమ్ మాట్లాడుతూ ఓజోన్ పొర వుండాలంటే చెట్లు ప్రధానమన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయులు అంజాద్ ఆలి, ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడలు ప్రారంభం శారీరకమానసికోల్లాసానికి క్రీడలు దోహదం

వలేటివారిపాలెం సెప్టెంబరు 21, ప్రభాతవార్త : శారీరక మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని స్థానిక జెడ్పీ హైస్కూలు హెడ్మాష్టర్ కమలకుమార్ అన్నారు.శనివారం వలేటివారి పాలెంలో హైస్కూలు ఆవరణలో పిజికల్ డైరక్టర్ ఐజాక్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాపోటీ లును నిర్వహించారు. శనివారం ఆయన రిబ్బను కత్తిరించి ఈ పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలలో వలేటివారిపాలెం, పోకూరు, నలదలపూరు, శాఖవరం హైస్కూల్లు,పోలినేనిపాలెం కస్తూరిబా విద్యాలయం,చుండి మోడల్‌స్కూలు నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమలకుమార్ మాట్లాడుతూ విద్యాబ్యాసంతోపాటు క్రీడాభ్యాసం సైతం విద్యార్థులకు తప్పని సరి అన్నారు.దీనివలన ఒనగూరే ప్రయోజనాలను వివరించారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో త్వరలో కందుకూరులో జరుగు నియోజకవర్గ స్థాయి క్రీడల్లో పాల్గొనెందుకు మెరిట్ క్రీడాకారులును ఎంపిక చేయునిమిత్తం ఖో ఖో,వాలీబాల్, చెస్, యోగా తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోటీల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆయన క్రీడాకారులకు విజ్ఞప్తిచేశారు.పీడీ ఐజాక్ మాట్లాడుతూ ఈ పోటీల్లో బాలబాలికల విబాగాల్లో 200మంది విద్యార్థులను ఎంపికచేసినట్లు తెలిపారు.వీరంతా త్వరలో కందుకూరులో జరుగు నియో జకవర్గస్థాయిపోటీలలో మండలం తరపున పాల్గొంటారని ఐజాక్ వివరించారు.ఈ కార్యక్రమ ంలో ఉపాధ్యాయులు సుబ్బరామయ్యతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.7.9లక్షలు

వలేటివారిపాలెం సెప్టెంబరు 21, ప్రభాతవార్త : మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా స్వామివారికి రూ.8,56,839లు మేర ఆదా యం సమకూ రింది.ఆలయ ప్రధాన అర్చకు లు గౌరీ, రఘురా మారావులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శన తో స్వామి వారికి అష్టోత్తర పూజల వలన రూ.5,850లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.18,480లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.31,700లు,వాహనపూజల వలన రూ.3,120లు, ప్రత్యేకదర్శనం రూ.1,71,800లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.380లు,రూముల అద్దెలు రూ.32,700లు,కవర్లు అమ్మకం వలన రూ.6,000లు, అన్నదానం నిమిత్తం రూ.3,19,793లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,06,500లు, విరాళాలు రూ.60,516,లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ డీసీ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి పంటపాల సర్పంచ్ ఆలపాక సీనయ్య వెల్లడి

ముత్తుకూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పంటపాల సర్పంచ్ ఆలపాక సీనయ్య అన్నారు. శనివారం మండలంలోని పంటపాల పంచాయితీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా అభినందనీయమన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం వల్ల పర్యావరణాన్ని కూడా పరిరక్షించుకోవచ్చు అన్నారు. గ్రామంలో చుట్టు పక్కల ప్లాస్టిక్‌ను వ్యర్థాలను గ్రామస్తులతో కలిసి ఫ్యాక్టరీ యాజమాన్యం తొలగించారు. అలాగే పంటపాలెం పంచాయితీలో ప్రతి ఇంటికి రెండు గోన సంచులు ఇచ్చే విధంగా పరిశ్రమల యాజమూన్యం చొరవ చూపాలని ఆయన కోరారు. ఇప్పటికే పరిశ్రమల యాజమాన్యం స్కూల్ అభివృద్ధికి అంగన్‌వాడి అభివృద్ధికి పిల్లల ఆట వస్తువులకు సిఎస్ఆర్ ద్వారా అభిరుచి చేశారని పంచాయితీకి కూడా ట్రాక్టర్లు కూడా అందజేశారని తెలిపారు. గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలని పరిశ్రమల యాజమాన్యం సహకరించాలని గ్రామస్తుల సహకారం కూడా పరిశ్రమకు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రావుల విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ తిన్నెలపుడి బ్రహ్మానందం, పార్లపల్లి దిల్లిప్ రెడ్డి, మదినేని మల్లికార్జున నాయుడు, పోచారెడ్డి చెంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

కందుకూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కందుకూరు ఏరియా హాస్పిటల్‌కి చెందిన బ్లడ్ సెంటర్ వారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈస ందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానం అని తెలియజేశారు. రక్తం మనకి లేదా మన బంధువులకి అవసరం వచ్చినప్పుడు మాత్రమే దాని యొక్క విలువ తెలుస్తుందని, విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కూడా రక్తదానం మీద అవగాహన పెంపొందించుకుని ఎక్కువ మంది రక్తదానం ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని తెలియజేశారు. ఏరియా ఆసుపత్రి పాథాలజిస్ట్ డాక్టర్ మొహమ్మద్ షజావుద్దిన్ రక్తదానం మీద అవగాహన కల్పించారు. అనేక మందికి రక్తదానం మీద అపోహలు ఉన్నాయని, కానీ రక్తదానం చేయడం వల్ల మనశరీరానికి కొత్త రకం పునరుత్పత్తి అవుతుందని, ఉత్సాహంగా ఉంటామని విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కే.నరేష్ రాజా, ఎస్‌కే షహనాజ్ బేగం, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ.అనూష విద్యార్థినీ, విద్యార్థులను ఉత్సాహ పరిచి42 మంది రక్తం ఇచ్చే విధంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ టెక్నిషియన్ ఎస్.రామారావు, స్టాఫ్ నర్సు శ్రీలత, సహాయకులు సుకుమార్, శివాజీ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన ర్యాలీ

ఉలవపాడు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : నెల్లూఉ జిల్లా ఎస్పీ ఆదేశాల మేకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా దరించాలని అవగాహన కల్పిస్తూ ఉలవపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఉలవపాడు పోలీసు స్టేషన్ నుంచి

అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్‌కి సన్మానం

బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : అపస్మా జిల్లా అధ్యక్షులుగా మరోసారి నేలనూతల శ్రీదర్ ఎంపిక కావడం పట్ల అపస్మా నాయకులు ఆయనకు శాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు జిల్లా అధ్యక్షులుగా నేలనూతల శ్రీదర్ ఎంతో సమర్ధవంతంగా పనిచేశారని ఆయన మరోసారి అపస్మా జిల్లా అధ్యక్షులు కావడం అభినందనీయమని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పిపూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకర్గం, కావలి నియోజకర్గం, బుచ్చి మున్సిపాల్టీ అపస్మా నాయకులు పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా సాగిన విద్యార్థుల క్రీడా పోటీలు

కావలి రూరల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : కావలి పట్టణంలోని జవహర్ భారతి కళాశాల డాక్టర్ డిఆర్ క్రీడా ప్రాంగణంలో డాక్టర్ రామ్ సామాజిక సేవా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో రెండవ రోజు శనివారం కావలి పట్టణ, మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు అత్యంత ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. బాలురికి వాలీబాల్, కబడ్డీ, బాల్‌బ్మాడింటన్, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్ (డబల్స్), టేబుల్ టెన్నీస్(డబల్స్), బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, షటిల్ బ్యాడ్మింటన్(డబుల్స్), టేబుల్ టెన్నీస్ (డబుల్స్) పోటీలు నిర్వహించారు. క్రీడా ప్రాంగణం అంతా క్రీడాకారులు, క్రీడా ఉపాధ్యాయులతో, ప్రేక్షకులతో నిండిపోయింది. నిర్వాహకులు క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ పోటీలలో పట్టణ, మండల పాఠశాలల విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, జవహర్ భారతి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల క్రీడా విద్యార్థులు పాల్గొన్నారు.

వందరోజులలో అద్భుతమైన పాలన అందించిన కూటమి ప్రభుత్వం
ఎన్‌డిసిపి బ్యాంకు మాజీ చైర్మన్ మెట్టుకూరు

సంగం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం వంద రోజులలో అద్భుతమైన పాలన అందించిందని ఎన్‌డిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి స్పష్టం చేశారు. జెండాదిబ్బ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచన మేరకు జెండాదిబ్బ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చాలా అనుభవం వున్న వ్యక్తి అని అన్నారు. 3 వేల రూపాయాలు పెన్షన్ ఒక్కసారి వెయ్యి రూపాయాలు పెంచి 4 వేల రూపాయాలు చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందని అన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేశారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటిన్లు ఏర్పాటు చేశారు. 16437 మందికి మెగా డిఎస్‌సి ద్వారా ఉద్యోగాలు భర్తి చేసేందుకు మొదటి సంతకం చేసిన ఘనత చంద్రబాబుదేనని చెప్పారు. గత ప్రభుత్వం కేవలం సంక్షేమంకే ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధిని గాలికి వదలి వేయడం జరిగిందని అన్నారు. ఈప్రభుత్వం హయాంలో అభివృద్ధి సంక్షేమమం రెండు రెండు కళ్ళుగా చేసుకొని చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. సోమశిల జలాశయం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి నిధులు మంజూరు చేయించిన ఘనత దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికే దక్కిందని ఆయన ప్రశంసించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళిప్రజలతో మాట్లాడి గోడలకు ఇది మంచి ప్రభుత్వం స్టికర్లు వేశారు. ఈ కార్యక్రమంలోభాగంగా జెండాదిబ్బనాయకులు కంచర్ల నారాయణనాయుడు, కంచర్ల నరేష్ చౌదరి, పర్వతాల వెంకటరత్నం, వేణుబాలు, నెల్లూరు పెంచలయ్య, పవన్ ,పటాన్ ఖాసిం, సనావుల్లా, మాదవ్, కిష్టయ్య, జబ్బార్, నరసింహారావు, తాళ్లూరు కిషోర్, షపి ,సర్దార్, రహమత్‌భాషా, ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సోమ్లానాయక్, ఇఒపిఆర్‌డి అప్పాజి, మండల పార్టీ అధ్యక్షులు గుళ్ళపల్లిశ్రీనివాస్‌యాదవ్ , కర్నాటి రవీంద్రరెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి ,మహిళానాయకురాలు మంజుల, మెట్టు విజయకృష్ణారెడ్డి, పొనకా హజరత్‌రెడ్డి, దువ్వూరు నాయకులు కొప్పోలు అమర్‌నాద్‌రెడ్డి, దయాకర్‌గౌడ్, మక్తాపురం నాయకులు బావన రఘురామయ్య, దువ్వూరునాయకులు మారెళ్ళ శ్రీనివాసులు, కొండయ్య, మర్రిపాడునాయకులు భీమేశ్వర్‌రెడ్డి, మావిళ్ళ రామూర్తి, గాంధీజనసంఘం నాయకులు మానికల కృష్ణమూర్తి, జనసేన నాయకులు భానుకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అమ్మకాల ముఠా గుట్టురట్టు...ముగ్గురు అరెస్ట్ !
4 కేజిల 45 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం !!

కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : గంజాయి అమ్మకాల ముఠా గుట్టురట్టు చేసి ముగ్గురు ముద్దాయిలను కావలి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద వున్న 4 కేజిల 45 గ్రాములు గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. శనివారం కావలి డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ పి.శ్రీధర్ వివరాలు వెల్లడించారు. ఈ నెల 18వ తేది మధ్యాహ్నం 3 గంటల సమయంలో కావలి రూరల్ పోలీసులకు గంజాయిపై సమాచారం వచ్చిందన్నారు. దీంతో కావలి తహశీల్దార్‌కు తెలియజేసి వారి సిబ్బందితో పోలీస్ సిబ్బంది కలిసి సమాచారం వచ్చిన ప్రాంతానికి వెళ్లారన్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని బుడమగుంట గ్రామంలో నిర్మాణంలో వున్న జగనన్న కాలనీలోని 2వ లైన్‌లో పాలేటి కౌసల్యకు మంజూరు చేసిన ప్లాట్ నెం.39లో వున్న డాబా ఇంటిలో దాచి వుంచిన 3.965 కేజిలు గల రెండు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావుకు గంజాయికి సంబంధించిన ముద్దాయిల సమాచారం అందిందన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కావలి డిఎస్పీ పి.శ్రీధర్ పర్యవేక్షణలో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు, పోలీస్ సిబ్బందితో కలిసి ముద్దాయిలను పట్టుకునేందుకు వలపన్నారన్నారు. కావలి పట్టణం నుండి ఉదయగిరి రోడ్డులో బుడమగుంట గ్రామ రోడ్డు జంక్షన్ వద్దకు చేరగా పోలీసులను చూసి ముద్దాయిలు పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించడం జరిగిందన్నారు. చెడు వ్యసనాలకు బానిసై డబ్బులు కోసం విశాఖపట్నం జిల్లా పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయిని తీసుకొచ్చి చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతున్నారన్నారు. వచ్చిన డబ్బులతో జల్సాలకు పాల్పడ్డారన్నారు. వారి వద్ద వున్న మరో మూడు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.

గంజాయి అమ్మకాల ముద్దాయిలు వీరే. కావలి మున్సిపాల్టీ పరిధిలోని బుడమగుంటకు చెందిన గోసాల గోపీకృష్ణ, అల్లాడి మణి, అల్లూరు మండలం పురిణి గ్రామానికి చెందిన సుదర్తి అన్వేష్‌లను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అన్వేష్ ముసునూరు గ్రామంలో నివసిస్తున్నాడని తెలిపారు. వీరిని అరెస్ట్ చేసి కోర్టుకు పంపగా రిమాండ్ ఇచ్చారన్నారు. ఈ దాడులలో కావలి డిఎస్పీ శ్రీధర్ ఆదేశాల మేరకు రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు, రూరల్ ఎస్ఐ సి.హెచ్.తిరుమలరెడ్డి, కావలి రూరల్ పోలీసులు ఆర్.రాధయ్య, ఎస్.ఎన్.రాజేష్, కె.ప్రసాద్, జె.అయోధ్యకుమార్, ఎస్.కె.ఇర్షాద్‌లు పాల్గొన్నారు.

సియం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే దగుమాటి

కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : కావలి నియోజకవర్గానికి సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సియం సహాయ నిధి చెక్కులు అందజేశారు. శనివారం కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో నలుగురు వ్యక్తులకు లక్షా 30 వేల 285 రూపాయల చెక్కుల్ని ఎమ్మెల్యే దగుమాటి అందజేశారు. త్వరితగతిన సహాయం అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యే దగుమాటికి వారు ధన్యవాదాలు తెలిపారు.

కొంగల నాగరాజు ఆధ్వర్యంలో గణనాధునికి ఘన వీడ్కోలు

కందుకూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : పట్టణంలోని ముదిరాజ్ పాలెంలో మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశునికి శనివారం ఘనంగా నిమజ్జనోత్సవం జరిగింది. అంగరంగ వైభవంగా నగర పురవీధుల్లో ఊరేగింపు ఉత్సవం నిర్వహించి అనంతరం పాకల గణేశుని సముద్ర తీరంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకార సంఘ అధ్యక్షుడు కొంగలు నాగరాజు ఆధ్వర్యంలో ఘన నాధుడికి నిమజ్జ న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘ డైరక్టర్లు, సభ్యులు, గణేష్ కమిటీ యువకులు, మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

మనుబోలు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిన సందర్భంగా చెప్పిన ఆరు గ్యారంటీలు అమలు చేసిన ఇది మంచి ప్రభుత్వం అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వడ్లపూడి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ వల్లేటి రామాదేవి అధ్యక్షతన శనివారం ఉదయం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముందుగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టార్గెట్ చేసి ప్రసంగాన్ని ప్రారంభించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఓడిపోయినా నెల రోజుల నుండి వంద కోట్లు అంటూ తనపైన దుమారంగా మెసేజ్‌లు పెడుతున్నాడని, అంతకముందు వెయ్యి కోట్లు అని చెప్పి, ఇప్పుడు వంద కోట్లకు తగ్గించాడని విమర్శించారు. సూరాయపాలెం గ్రామంలో ఇసుక తరలించారని కాకాణి ఆరోపణలకు తామంతా అక్కడికి వెళ్తే అక్కడికి తోడేరు రాలేదని తెలిపారు. ఒక వడ్లపూడి, గొట్లపాలెంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మట్టి దందా చేశాడని సోమిరెడ్డి సభలో తెలిపారు. అలాగే కసుమూరుతిప్ప, చిట్టేపల్లి, రామదాసుకండ్రిక గ్రామాల్లో కోట్ల రూపాయలు గ్రావెల్ సంపాదించి అవినీతికి పాల్పడ్డాడని సోమిరెడ్డి విమర్శించారు. జిల్లాలోని అన్ని లేఅవుట్లకు కసుమూరు, కనుపూరు నుండి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మట్టి దందా చేసి వందల కోట్లు వెనుకేసుకున్నాడని విమర్శించారు. భారీ అవినీతితో కరోనా ఇల్లు నిర్మించుకున్నాడని దుయ్యబట్టారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త నుండి విరాళాలు సేకరించి రూ.2.97కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గరకు వెళ్లి అందజేశామని తెలిపారు. విజయవాడ వరదల్లో పది రోజులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జేసీబీలు, పడవల్లో తిరిగి నీళ్లల్లో నడుస్తూ బాధితులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఈ దేశంలో అత్యంత ధనవంతుల్లో మూడో వాడు అని, లక్షల కోట్లు దోచుకున్నాడని విమర్శించారు. లడ్డు విషయంలో జగన్‌మోహన్‌రెడ్డి గురించి సోమిరెడ్డి విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డ ఎలా సీఎం అయ్యాడు అని మండిపడ్డాడు. తిరుమల లడ్డుకు తరలించే నెయ్యి రేటు పెరగాలి గాని, 330 కిలో నెయ్యిని కొనుగోలు చేసి వివిధ జంతువుల ప్యాట్ ఆయిల్ వాడటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అందరి ఆరాధ్య దైవం వెంకటేశ్వరస్వామికి అపకీర్తి తెచ్చారని తెలిపారు. సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ 9వ తేదీ వెంకటాచలం మండలం చెముదుగుంట వద్ద మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వడ్లపూడిలో కక్షసాధింపుతో సచివాలయం ఇక్కడ పెట్టలేదని, గ్రామస్తుల కోరిక మేరకు సచివాలయం ఏర్పాటు చేస్తామన్నారు. దేగపూడి, బండేపల్లి కాలువ పైన త్వరలో కార్యచరణ పూనుకుంటానని చెప్పారు. ఈ సభలో జనసేన ఇన్‌ఛార్జీ బల్లేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అవినీతి పైన దుయ్యబట్టారు. తమ నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇంకా శాంతంగా ఉన్నారని, ఆయన అనుకుంటే కాకాణి గోవర్ధన్‌రెడ్డికి రాబోవు రోజుల్లో రాజకీయంగా ఇబ్బందులు తప్పవన్నారు. పరీక్షల్లో పాసవ్వాలంటే 35 మార్కులు రావాలని, వైకాపా ప్రభుత్వానికి 11 మార్కులే వచ్చాయని, ఆ పార్టీకి రాష్ట్రంలో అర్హత లేదని విమర్శించారు. పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఓడిపోయిన నిత్యం కాకాణి గోవర్ధన్‌రెడ్డి తమ నేత పైన దిగజారుడు మెసేజ్‌లు పెడుతున్నాడని, ఇది పద్ధతి కాదని హెచ్చరించారు. తమ నాయకుడు నీతినిజాయితీ గల నాయకుడు అని, ఎప్పుడు రైతు పక్షపాతి అని భరోసా ఇచ్చారు. రాబోవు రోజుల్లో నియోజకవర్గంలో అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తాడని పేర్కొన్నారు. ఈ సభలో తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీఓ జి.వెంకటేశ్వర్లు, కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ వి.మస్తాన్‌నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి కిరణ్‌కుమార్, పార్టీ నాయకుడు తిక్కవరపు శ్రీధర్‌రెడ్డి, తిక్కవరపు వెంకటేశ్వరరెడ్డి, మానుగుంట సుధాకర్‌రెడ్డి, శాని వెంకట రమణయ్య, శివుడు రాజాగౌడ్, ఓజిలి వెంకటేశ్వర్లు, యాళ్ళ యానాది నాయుడు, నూనె లక్ష్మయ్య, ఉడతా విజయ్, పి.రామకృష్ణయ్య, పి.సుధీర్, జిన్నా, కలికి వేణుగోపాల్‌రెడ్డి, అశోక్, చెన్నూరు సుధీర్‌రెడ్డి, సర్వేపల్లి శివకుమార్, మోమిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ ఆందోళన
ఫారెస్టు అధికారుల ఓంటెద్దు పోకడలపై గ్రామస్తులు ఆగ్రహం

వరికుంటపాడు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : ప్రజా అవసరాలకు, పశువుల మేత కోసం ఎంతో ఉపయోగకరమైన ప్రభుత్వ భూమిని అటవీ శాఖ అధికారులు అక్రమంగా బోగస్ గెజిట్‌ల ద్వారా స్వాధీనం చేసుకోవడమే కాక హైకోర్టు ఉత్తర్వులను సైతం విస్మరిస్తు ఓ అధికారి తన స్వలాభం కోసం ఆ భూమిలో హుటాహుటిన మొక్కలు నాటడం ఎంతో దారుణం అంటూ మండలంలోని విరువూరు గ్రామస్తులు న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు. శనివారం గ్రామస్తులు ఆ వివాద ప్రభుత్వ భూమి వద్దకు చేరి తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేస్తూ అటవీ శాఖ అధికారుల తీరు మార్చుకోవాలంటూ అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 518లో ఉన్న భూమి కోసం గత 30 వ సంవత్సరాలుగా ఆ భూమి కోసం న్యాయ పోరాటం సాగిస్తున్నామన్నారు. 2010 లో తాము హైకోర్టును ఆశ్రయించగా 2012 లో కోర్టు ఉత్తర్వులు జారీ చేస్తు ఆ భూమిలో ఏమి చేయాలన్నా తప్పక గ్రామంలో గ్రామ సభలను నిర్వహించాలని ,అలాగే రెవిన్యూ ,ఫారెస్టు అధికారులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేసి భూములను గుర్తించాలన్నారు. ఫ్రీ గెజింగ్ ఫారెస్ట్ ఏరియా గుర్తించి అక్కడ ఉన్న మొక్కలను కాపాడాలే తప్ప ఇతర పనులు చేయవద్దని, కొత్త గా మొక్కలు పెంపకం చేపట్టకూడదు అని ఉన్న ఓ అధికారి అత్యుత్సాహం ప్రదర్శిస్తూ మొక్కలు నాటేందుకు ప్రయత్నాలు చేయగా తిరిగి గ్రామస్తులు జూలై నెలలో హైకోర్టును ఆశ్రయించగా గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పరిశీలించిన కోర్టు జూలై 31 న స్టేటస్ కో ఇచ్చిందని అయితే ఫారెస్ట్ అధికారులు పట్టించుకోకుండా ఆగష్టు నెలలో మొక్కలు నాటారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటి అని ఎవ్వరైన గ్రామస్తులు అడిగితే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పేడతామంటూ సదరు అధికారి ప్రజలను బెదిరిస్తురంటూ ఆవేదన చెందుతున్నారు. 1967 సంవత్సరంలోనే ధనెంకుల నరసింహం ఆ భూముల విషయమై కోర్టును ఆశ్రయించారనీ, అప్పటి నుండి కోర్టులో కేసు నడుస్తుండగానే ఆ వివాదస్పద అధికారి బినామిలతో నిధులు దోచుకునేందుకు ఇలా మొక్కలు నాటారంటూ ప్రజలు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంత జరుగుతున్న రెవిన్యూ అధికారులు తమకు ఏ సంభందం లేనట్టు నిమ్మకు నిరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారంటూ విమర్శించారు. కనీసం కోర్టు ఉత్తర్వులను కూడా రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేశారు. మొక్కలు నాటే సమయంలో అటు వైపు దారి తప్పిన జీవాలు ఆ భూమిలోకి పోతే అటవీశాఖ అధికారులు ప్రజలను దుర్భుషలాడుతున్నారనీ, కేసులు పెడతామంటూ భయంధోళనలకు గురి చేస్తున్నారని తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాసుల కోసం కక్కుర్తి పడి ఎంతో మంది ప్రజలకు తీరణి అన్యాయం చేసిన ఆ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ప్రజలు కోరుతున్నారు. ఆ భోగస్ గెజిట్ రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ తో పాటు అటవి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల వరుసుగా మండలంలో ఫారెస్టు అధికారులపై వస్తున్న ఆరోపణలు చర్చనీయాంసంగా మారాయి.

బాధితులను ఆదుకోవడంలో బాబు కష్టం ఎనలేనిది

నెల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు వరద బాధితులను ఆదుకోవడంలో పడ్డ కష్టం ఎనలేనిదని రాష్ట్ర బీసీ సెల్ ఉపా ధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు కొనియాడారు. శనివారం నగర ంలోని రాష్ట్ర మంత్రి వర్యులు పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వానికి విజయవంతమైన 100 రోజులు సందర్భంగా టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం అనే గడపగడపకు కార్యక్రమం ప్రారంభించారు. గుప్తా పార్కు సెంటర్, నారాయణరావుపేట, సవరాలు వీధి, చిన్న బజార్ సెంటర్‌లో ప్రతి గడపకు వెళ్లి వంద రోజులు పరిపాలన ఎలా ఉందో అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నిజమైన నాయకత్వం అంటే ఎలా ఉంటుందో మీరు ఈ వంద రోజుల్లో చూపించారని అంటున్నారని అన్నారు. అవసరాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో గాని, రాష్ట్ర భవిత కొరకు కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో గాని మీరు చూపించిన మార్గం అభినందనీయం ప్రతి ఒక్కరూ నారా చంద్రబాబునాయుడుని మన స్ఫూర్తిగా ప్రజలు ప్రశంసిస్తున్నారని తెలిపారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్లు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజలను ఆస్తులకు భద్రత కల్పించారు. విజయనగరంలో వరదలకు విలవిల్లాడుతున్నప్పుడు వరదుడై చంద్రబాబు, పొంగూరు నారాయణ, అలాగే పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పది రోజులు పాటు ప్రజలను నిరంతరం కాపాడుతూ బాధితులకు అండగా నిలిచిన తీరు అద్భుతమన్నారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ ఇన్‌ఛార్జీ డాక్టర్ గణేష్ కుమార్; ప్రభాకర్‌రెడ్డి, మెహర్నిసా, కంచి రాదాకృష్ణ, రమేష్, ప్రశాంతి, రసూల్, సునీత, సుమన్, సారిక, ప్రవలిక, సీమకుర్తి వెంకటేశ్వర్లు, విరమల్లు చంద్ర, కంచి కృష్ణ, ఫిరోజ్ భాయ్, కలవకుంట భాస్కర్, సిద్ద కళాచారి, పెంచలయ్య, మంజుల, ఏజేస్, అద్దంకి చంద్ర, కోటపాటి రాజా, ఆర్కాట్ శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వారాహి యాగానికి జనసేన నేతకు ఆహ్వానం

నెల్లూరు, సెప్టెంబరు21 ప్రభాతవార్త-విద్య : ఈనెల 23నుండి నగరంలోని స్థానిక విఆర్‌సి క్రీడా మైదానంలో నిర వ్హించ తలపెట్టిన శ్రీ వారాహి మహాయాగ కార్యక్రమంలో పాల్గొనేందుకు జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్‌కు ఆహ్వానం అందింది. స్థానిక జనసేన కార్యాలయానికి శనివారం యాగ నిర్వహణ కమిటి సభ్యులు హర్ష ,మణికుమార్‌రెడ్డి, అంకుశం నాగిశెట్టి, మనోజ్‌లు విచ్చేసి గునుకులకు ఆహ్ ్వన పత్రికను అందించి యాగానికి విచ్చేయమని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు తిరుపతి నుండి విశాఖపట్నం వరకు శ్రీ వారాహి అమ్మవారి రథయాత్ర జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సోమవారం విఆర్‌సిలో అమ మ్మవారి మహాయాగం జరుగుతుందన్నారు. ఈ యాగంలోపాల్గొనే అదృష్టం తమకు దక్కటం సంతోషంగా ఉందని, పురవాసులు అందరూ ఈ యాగంలో పాల్గొని అమ మ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిబికెఆర్ ఎస్టీకాలనీలో కరపత్రాలు పంపిణీ

వింజమూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త: వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సొసైటీ మాజీ అధ్యక్షుడు, టిడిపి నాయకుడు జూపల్లి రాజారావ్ ఆధ్వర్యంలో కాలనీలో ఇదిమంచి ప్రభుత్వంకార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం 100రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా 100రోజుల పరిపాలనను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. 100రోజుల పాలన గురించి వివరించారు. ప్రతి ఇంటి గోడపై కరపత్రాన్ని అంటించారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు అంతంతమాత్రమే ఉన్నా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ఇటీవల అకాల వరదలు రాజధానిని ముంచెత్తిన క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేయనక, పగలనక కష్టపడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రజా నాయకుడనిపించుకున్నాడన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం పెన్షన్ పెంపు వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలు ఆశీస్సులను పుష్కలంగా పొందిందన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి అభివృద్ధికొరకు కష్టపడుతున్న వ్యక్తి అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు యాకశిరి భవనాన్ని టిడిపి మహిళా నాయకురాలు నూతలపాటి జయలక్ష్మి, వాణి ,జనసేన నాయకులు శివ, వెంకటరత్నం, ఆనంద్, మహేష్, సుజాత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మత్తులను సత్వరమే పూర్తిచేయాలి

వింజమూరు, సెప్టెంబర్21ప్రభాతవార్త: ఉదయగిరి నియోజకవర్గంలో మరమ్మత్తులకు గురైన రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆర్ అండ్‌బి అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని కలిగిరి, కొండాపురం, ఆదిమూర్తిపురం, గోళ్ళవారిపల్లి, చాకలికొండ, విం